విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 02, మే 2023

భారీ వర్షం...రైతులకు నష్టం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో ఆదివారం అర్ధరాత్రి నుండి సోమవారం తెల్లవారురఝాము వరకు ఉరుములు,మెరుపులతో భారీ వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 8.67 సెంటీమీటర్ల వర్షం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.చాగలమర్రి పట్టణం లో పలు కాలనీలు జలమయమయ్యాయి.వర్షం నీరు రహదారిలపై భారీగా ప్రవహించింది. అలాగే మండలంలోని శెట్టివీడు,చింతలచెరువు,పెద్దవంగలి,చిన్నవంగలి తదితర గ్రామాలలో కళ్ళాలో ఉంచిన పసుపు,మొక్కజొన్న,వరి,కొర్రలు తడిసి ముద్ద అయ్యాయి.దీంతో భారీగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం తెల్లవారుజామున మెరుపులు ఉరుములతో భారీ వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని వంకలు పొంగి ప్రవహించాయి. మెరుపు ఉరుముల శబ్దాల దాటికి ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. మండలంలోని మదనంతపురం పెట్నీకోట, నాయన పల్లి,కొలిమిగుండ్ల, కనకాద్రి పల్లి, బందర్లపల్లి, అంకిరెడ్డిపల్లి, చింతలాయిపల్లి, బెలుం తదితర గ్రామాలలో భారీ వర్షం కురిసింది. నాయన పల్లి సద్దల వెంగన్న చెరువులోకి వర్షపు నీరు చేరింది. భారీ వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

విశాలాంధ్ర - బనగానపల్లి: బనగానపల్లె మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి 12:30 సమయంలో భారీ వర్షం కురవడం జరిగింది. దీనితో పంటలకు అకాల నష్టం వాటిల్లింది. మిరప పంట కలాల నందు గ్రేడింగ్ కొరకు ఉంచిన మిరప కాయలు రాత్రి కురిసిన వానకు తడిసి ముద్దయినాయి. వరి, మొక్కజొన్న నేలకొరిగి చేతికొచ్చే సమయంలో అకాల నష్టం వాటిల్లింది. మామిడికాయలు నేలకోరిగాయి. వర్షం వల్ల నాణ్యత తగ్గి తక్కువ ధరకే పంట వ్యాపారస్తులు కొనుగోలు ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అన్నదాతలు ప్రభుత్వం ఆదుకొని వర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

స్పందన అర్జీదారులకు ఉచిత భోజన ఏర్పాట్లు

విశాలాంధ్ర - నంద్యాల : ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి అర్జీలు అందజేయడానికి విచ్చేసిన అర్జీదారులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత భోజన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ప్రారంభించారు. నిరుపేదలకు, అర్జీదారులకు కలెక్టర్ స్వయంగా తన చేతుల మీదుగా భోజనం వడ్డించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, నంద్యాల జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఆర్. మారుతి కుమార్, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, డీఎఫ్ఓ రాజు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రతి సోమవారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జిదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమని అభినందించారు. దాదాపు 150 మంది అర్జిదారులకు ఆహారం పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సంస్థకు అన్ని విధాల సహకరిస్తామని తెలియజేశారు.

మాజీ ఎంపీటీసీ సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కానాల మహబూబ్‌బాష అలియాస్ కుంటి పుల్లారెడ్డి (70) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబీకులకు తమ సంతాపం తెలియజేశారు.మృతుడి కుటుంబానికి సహాయ,సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబులాల్,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఎంపిటిసి పత్తినారాయణ,వైసిపి నాయకులు తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, వెంకటరమణ,పగిడాలబాబు, రహమాన్,దస్తగిరి,చాంద్‌బాష, చిన్నమాబు, శేషయ్య,లూకా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆనందంగా ఆత్మీయంగా కలుసుకున్నారు. 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న40మంది విద్యార్థులు పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని సోమవారం సంబరం చేసుకున్నారు. తమకు విద్యను బోధించిన గురువులను సత్కరించారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రు 20వేలను అందించి ఆదర్శంగా నిలిచారు. అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెల్వరాజ్, ఉపాధ్యాయులు బాలసుబ్బారెడ్డి సునీల్ రాజ్ చంద్రశేఖర్ గురువయ్య విష్ణు సుజాత లను పూల మాలలు శాలువాలతో విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంగాధర్ రెడ్డి, శివ కృష్ణ, ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మధు, రమణయ్య,సుధాకర్, రామంజి,రమాదేవి, పద్మ, నాగేశ్వరి, రమీజా, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

డ్రైవర్ కు ఆర్థికసాయం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొన్ని ప్రభుత్వ పరంగా మరికొన్ని మానవీయ దృక్పధం తో ఎమ్మెల్యే శిల్పా తన సహజ శైలిలో భాగంగా ఆర్థిక సహాయం చేసిన సందర్భాలో భాగంగా పట్టణం లో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో గతం లో తన సంస్థ లో వాటర్ ట్యాంకర్ కు డ్రైవర్ గా పని చేసిన నాగన్న ఆరోగ్య పరిస్థితి బాగాలేదని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తక్షణమే స్పందించి తనకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, 23 వ వార్డు కౌన్సిలర్ హరి, వైస్సార్సీపీ నాయకులు మటన్ షఫీ వుల్లా బాధితునికి ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ నాగన్న మాట్లాడుతూ విషయం తెలుసుకొని కష్ట కాలంలో నాకు సహాయం అందజేసిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి తన కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రీడా దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని మన్నే నాయక తండాకు చెందిన

కబడ్డీ క్రీడాకారులకు వైసిపి యువ నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. గతంలో గ్రామానికి చెందిన యువ క్రీడాకారులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిని కలిసి క్రీడా దుస్తులు ఇప్పించాలని కోరడంతో స్పందించిన ఆయన క్రీడావిస్తులను క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు రాణించి జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధి పొందిన (2) ఇద్దరు లబ్ధిదారులకు రూ,, 5,25,000 /- ఐదు లక్షల ఇరవై ఐదు వేల

రూపాయల చెక్కులను నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానం దరెడ్డి నూనెపల్లెలోని ఎంపీ కార్యలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

తిరు కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర - అవుకు : పట్టణంలో వెలసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామివారి తిరు కళ్యాణ మహెూత్సవాలు ఈనెల మూడవ తేదీ నుండి ప్రారంభం అవుతున్నట్లు రైతు సంఘం పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ తేదీ రాత్రి సంకల్పం, పుణ్యాహవచనం, ధ్వజారోహణం, అంకురార్పణ, మత్స్యగ్రహణం, కలిశా స్థాపన, నాలుగవ తేదీ తెల్లవారుజామున తిరు కళ్యాణ మహెూత్సవం, రాత్రికి హనుమ వాహనం, ఐదవ తేదీన సింహ వాహనం, ఆరవ తేదీన శేష వాహనం, ఏడవ తేదీన గరుడ వాహనం, 9వ తేదీ రథోత్సవం 10న తిరు రథోత్సవం జరుగుతాయని అన్నారు.

Change of Name

I SAYEDA RAFATH SULTANA (My Old Name) W/o SHAIK MAHABOOB BASHA, H.No. 28-1088B, Saibaba nagar, Nandyal - 518501, Nandyal Dist. A.P., hereby state that I have changed my name SAYEDA RAFATH SULTANA (My Old Name) to SHAIK RAFATH SULTHANA (My New Name) and known as SHAIK RAFATH SULTHANA.

కార్మికులారా ఏకం కండి

విశాలాంధ్ర - బనగానపల్లి: బనగానపల్లె పట్టణంలో జీఎం సర్కిల్ నందు పెట్రోల్ బంక్ కూడలినందుగల సెంటర్లలో ఏఐటియుసి పతావిష్కరణ లు నిర్వహించి అనంతరం జీఎం సర్కిల్ నుండి పెట్రోల్ బంక్ మార్కెట్ పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా ఆస్థానం మీదుగా కార్మికులతో ర్యాలీగా బయలుదేరి పెట్రోల్ బంకు దగ్గర జండా ఆవిష్కరణ చేసి స్థానిక జూనియర్ కాలేజ్ నందు బహిరంగ సభ నిర్వహించడం జరిగినది కాంప్లెక్స్ దగ్గర ముగించడం జరిగిందని. ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ శివ బాలకృష్ణ నియోజకవర్గ అధ్యక్షుడు జి కుళాయి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఐటీయూసీ పతావిష్కరణ చేసిన నాయకులు జీఎం సర్కిల్ నందు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఫైజ్ పెట్రోల్ బంకు కూడలి నందు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రామాంజనేయులుపతాకావిష్కరణ చేశారు.అనంతరం జరిగినబహిరంగ సభలో రామాంజనేయులు మాట్లాడుతూ మేడే ఎందుకు వచ్చింది మేడే గొప్పదనం గురించి వివరించారు అనంతరం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగ నాయుడు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చేసింది ఏమీ లేదని కార్మికులకు అన్యాయం చేస్తే కార్మిక వర్గ పార్టీగా పోరాటంలో సిపిఐ పార్టీ ముందుంటుందని తెలియజేశారు.మహిళా మండల అధ్యక్షురాలు రామసుబ్బమ్మ, ఆశా వర్కర్ల నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత గారు,ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య , బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, శివ నాగయ్య, ఏఐటియుసి కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు రామకృష్ణ , ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి, ఆటో యూనియన్ నాయకుడు నాగ ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వర్లు, ఆయా మండల అధ్యక్షురాలు మేరీ, రాధా, ఆశ వర్కర్ లు, ఆయాలు ,మిడ్ డే మిల్స్ ,కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో 137 వ మేడేను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నంద్యాలలోని 25 సెంటర్లలో ఏఐటియుసి పతావిష్కరణలు నిర్వహించి అనంతరం టెక్కె మార్కెట్ యార్డ్ నుండి కార్మికులతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ముగించడం జరిగిందని ఏఐటియుసి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు తెలిపారు. ఏఐటీయూసీ పతావిష్కరణ చేసిన నాయకులు ఆటోనగర్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పతావిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, చిన్న ఆసుపత్రి దగ్గర మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర కార్మిక సహాయ కమిషనర్, బొమ్మల సత్రం దగ్గర సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం దగ్గర ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ తదితరులు పతాకావిష్కరణ గావించారు. ర్యాలీలో సిపిఐ గోస్పాడు మండల సహాయ కార్యదర్శులు గోకారి, జిలాని భాష,మహానంది సిపిఐ నాయకులు వెంకటేశ్వర్లు,రాము,నంద్యాల ఏఐటీయూసీ సిపిఐ నాయకులు హుస్సేన్ భాష,సుందరం,మాభాష అనంతయ్య దస్తగిరి కిట్టు సిద్దయ్య షేక్షావలి సుబ్బరాయుడు కోటేష్ హుస్సేన్ భాష మద్దయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డోన్ రూరల్ : మేడేను పురస్కరించుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.మేడేను పురస్కరించుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏఐటీయూసీ జెండాలు, బ్యానర్లు వేలాశాయి. సోమవారం మే డే సందర్భంగా ఏఐటయూసీ అనుబంధం సంస్థ కార్మికులంతా ఎర్రచకాల ధరించి ఏఐటీయూసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.మే డే వర్ధిల్లాలంటూ స్థానిక సీపీఐ కార్యాలయం నుండి రైల్వే గేట్ల మీదగా పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ వరకు అట్టహాసంగా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య లు పాల్గొన్నారు.అంతకుమునుపు ఆయా ప్రాంతాల్లో ఏఐటీయూసీ నాయకులు లక్ష్మీ నారాయణ,అన్వర్, వెంకటేష్ గౌడ్, మోట రాముడులు ఆవిష్కరించారు.

విశాలాంధ్ర- నందికొట్కూరు : కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘురాం మూర్తి, రమేష్ బాబులు పిలుపునిచ్చారు. సోమవారం 137వ మే డే సందర్భంగా స్థానిక నందికొట్కూరు పట్టణం నందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు పట్టణంలోని పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించి 8 చోట్ల జెండాను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పటేల్ సెంటర్ లో సభ నిర్వహించి మాట్లాడడం జరిగింది.ఈ మేడే కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శంకర్ నాయుడు, వీరస్వామి, రామచంద్రుడు ,షేక్షావలి ,శివ ప్రమోద్ ,సుంకన్న, నరసింహుడు ,ఖలీల్ ,హంద్రీనీవా మౌలాలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శి మహానంది, తాలూకా నాయకులు వీరేంద్ర, దినేష్, గిరిజన సమాఖ్య నరసింహ,శ్రీను, నాయకురాలు శ్రీమతి పోలమ్మ శ్రీమతి రజితమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర -బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో సోమవారం గ్రామ కమిటీ భాద్యుడు సూర్య చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.ఈ మేడే వేడుకల్లో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ముందుగా జెండావిష్కరణ చేసి, పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యన్న భార్గవ్, ఏఐటీయూసీ కార్యదర్శి తిరుమలేష్ ,గ్రామ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ప్యాపిలి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల సరైన వేతనాలు అందించక కార్మికులపై రోజురోజుకు జిఒ పేరుతో కార్మికులకు అన్యాయం చేస్తున్నారని కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం నుండి ర్యాలీతో బయలుదేరి పెద్దపూజెర ఆటో స్టాండ్, హమాలి స్టాండ్, రిక్షా స్టాండ్, నల్లబెల్లి ఆటో స్టాండ్, కలచట్ల ఆటో స్టాండ్, ఏర్పాటుచేసిన జెండాలను ఆవిష్కరణ చేశారు. పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, సీపీఐ నాయకులు నాగన్న, హమాలి, ఆటో, రిక్షా, కార్మికులు శ్రీనివాసులు, రవి, రాము, శీను, గోవిందు, నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- పగిద్యాల : ఎండనకా, వాననక కష్టపడి పని చేసే కార్మికులారా ఏకంకండి... అని సీపీఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రాత కోట గ్రామంలో 137వ మే దే సందర్భంగా సీపీఐ జెండాను సోమవారం ఎగురవేశారు. పార్టీ నాయకులు కరీము, సోఫియా, గోవిందు, ఉస్మాను, సుగాలి శేఖర్, రాముడు, నడిపెన్న, అచ్చన్న,షాకీర్,యూసఫ్,పాల్గొన్నారు.పగిదాల మండలం పాత కోటలోమే దే సందర్భంగా జెండాను ఎగురవేసిన అబ్దుల్ మజీద్‌లు ఎగురవేశారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: 137 వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ, సిపిఐ జెండాను సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కొత్తపల్లి మండల కార్యదర్శి కె వెంకట శివుడు, పాములపాడు మండల కార్యదర్శి వి ప్రసాద్, సహాయ కార్యదర్శి ప్రతాప్, ఏఐటియుసి తాలూకా అధ్యక్షులు అత్తవులా, పట్టణ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్ ఏఐటియుసి నాయకులు చాంద్బాషా, లల్లు, రాము, మా భాష, సయ్యద్, తాజుద్దీన్, ముత్తు ,జీప్ వర్కర్ సీనియర్ నాయకులు శంకర్, ఆటో యూనియన్ నాయకులు బాలస్వామి జిలాని, మహిళా సంఘం నాయకురాలు ప్రశాంత కుమారి, స్వాతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మే డే స్ఫూర్తితో కార్మికులందరూ హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి భాస్కర్ అన్నారు. సోమవారం 137వ మే డే ని పురస్కరించుకొని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను భాస్కర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సలాం, దానం,ఖాదర్, ఓబులేసు, ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, బృందావన్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ, అంగన్వాడి నాయకురాలు చంద్రకళ, తిరుపాలమ్మ, వసుందరా దేవి పాల్గొన్నారు.

జగన్ పాలన...రాక్షస పాలన

విశాలాంధ్ర - బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు , బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్దన్ రెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో "జగనాసుర అవినీతి, నేర రాక్షసుడు చరిత్ర " పై బనగానపల్లె స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పది తలలు తో ఉన్న బొమ్మను మీడియాకు చూపుతూ, ఒక్కొక్క అంశాన్ని చదువుతు వాటి ద్వారా ప్రజలను పట్టి పీడిస్తున్న అంశం ను తొలగిస్తూ టీడీపీ నాయకులు నిరసన తెలియజేసారు. నంద్యాల వాణిజ్య విభాగం చైర్మన్ టంగుటూరు సీనయ్య, పట్టణ ఉప సర్పంచ్ బురా నుద్దీన్, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ వెల్కమ్ అల్తాఫ్ ,రాయలసీమ సలాం, అత్తర్ కలాం, ఎస్టి కృష్ణ నాయక్ వ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జగన్ పాలన రాక్షస పాలనని టిడిపి నాయకులు విమర్శించారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు జగన్ అవినీతి నేరచరిత్ర పై తెదేపా నాయకులు బ్యానర్లు ప్రదర్శించారు. సోమవారం భూమా అఖిలప్రియ కార్యాలయంలో జగన్ అవినీతి నేర రాక్షసుడు అంటూ జగన్ అవినీతిపై పది తలల ఫోటోలకు సంబంధించిన బ్యానర్లు ప్రదర్శించారు. జగన్ చేసిన అవినీతిని చూపిస్తూ ఒక్కొక్క అవినీతి కి ఒక తలను చించుతూ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుకు తింటున్నాడని, రాష్ట్ర అభివృద్ధినీ మరిచి రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని జగన్ అవినీతి రాక్షసి అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, తెదేపా నాయకులు చింతకుంట రాజశేఖర్ రెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, నాగంజి, సంజీవ, శ్రీను, దానం పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎవరు నమ్మడం లేదని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జగనాసుర కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

చిరుధాన్యాల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలోని తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 29వ వార్డు సాధిక్ నగర్ లో బియ్యం కార్డుదారులకు ఉచితంగా కిలో జొన్నలు పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండియూ వాహనాల ద్వారా జిల్లాలోని 5,33,000 తెల్ల రేషన్ కార్డుదారులందరికీ కిలో జొన్నలు చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా నంద్యాల జిల్లాలో ప్రతి ఒక్క రేషన్ కార్డు దారుడికి కేజీ బియ్యం బదులు కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, యంపీ, మున్సిపల్ చైర్పర్సన్ తదితరులు తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా జొన్నలు పంపిణీ చేశారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో రేషన్ కార్డుదారులకు చిరుధాన్యాల పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ విజయ్ కుమార్ తెలియజేశారు.సోమవారం పట్టణంలోని నారాయణపల్లె రేషన్ కార్డుదారులకు సర్పంచ్ తులసమ్మ,తహశీల్దార్ విజయ్ కుమార్,వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్‌లు చిరుధాన్యాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైసీపీ నాయకులు అబ్దుల్లా,ప్రకాష్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒక కేజీ బియ్యం బదులు జొన్నలను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అన్నారు. కార్యక్రమంలో మండల రైతు సలహా మండలి చైర్మన్ పోచ రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్ ఓబులేష్, వీఆర్వో రవిప్రసాద్, కార్యదర్శి జయరామిరెడ్డి, ఆర్ఐ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు కేజీ బియ్యం బదులు కేజీ జొన్నలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే బ్రిజేంద్రరెడ్డి తెలిపారు. పట్టణంలోని నాలుగో వార్డ్ పుల్లారెడ్డి వీధిలో ఎమ్మెల్యే బ్రిజేంద్రారెడ్డి ఈ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరినాధరావు, యంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపవరం నర్సింహా రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు సింగం వెంకటేశ్వర రెడ్డి, శివ నాగేశ్వర రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, గంగుల రామిరెడ్డి, ఇంజెడు గజ్జల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 02, మే 2023

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-కోసిగి : స్థానిక8 ,9వార్డులో ఉన్న దుర్గానగర్ లో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు ఆగ్రవ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం రోడ్డుపై కాళీ బిందెలతో ధర్నా చేశారు. దాదాపు అర కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ కావడంతో స్పందించిన గ్రామపంచాయతీ , ఆర్ డబ్ల్యాఎస్ అధికారులు ధర్నా చేస్తున్న మహిళలతో మాట్లాడారు.కేవలం అరగంట మాత్రమే నీళ్లు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎనిమిది తొమ్మిదో వార్డులను ఉన్న దుర్గానగర్ లోని ఎస్సీ కాలనీకి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమింపజేశారు.

బీజేపీని గద్దె దింపుదాం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : భారత రాజ్యాంగం లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రమాదంలో ఉన్నాయని, బిజెపి నుండి దేశాన్ని కాపాడుకోవడానికి ఉభయ కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటంలో లౌకిక ప్రజాస్వామ్య వాదులంతా కలిసి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి ప్రభాకర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నుండి సిపిఐ నేతృత్వంలో భారీ ర్యాలీతో తరలి వెళ్లి ఓల్డ్ బస్టాండ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మోదిని గద్దె దింపుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధాల నిరసిస్తూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న ప్రారంభమైన ప్రచార యాత్రలు ఏప్రిల్ 30న ముగిశాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ లో సోమవారం సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు వి. రామకృష్ణారెడ్డి, రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభలో నాయకులు రామచంద్రయ్యలు మాట్లాడారు. ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, వ్యవసాయంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, విదేశాల్లో స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి రూ15 లక్షలు ప్రతి పౌరునికి బ్యాంక్ లో వేస్తామని, మంచి పాలన అందిస్తామని ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయో నరేంద్ర మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మన జీవితాల్ని రాజకీయాల శాసిస్తున్నాయని, రాజకీయాలకు మనం దూరంగా ఉన్న పాలకులు చేసే దుర్మార్గమైన చట్టాల వల్ల ప్రజల జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం లో

అదాని అంబానీలకు తప్ప ఏ ఒక్క పేదవారికి మేలు జరగలేదన్నారు. దొంగల ముఠాకు నరేంద్ర మోడీ నాయకుడని, దేశ సంపదనంతా దొంగలకు దోచిపెడుతున్నారని వారు ఘాటుగా విమర్శించారు. పార్టీలు వేరైనా కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని వైసీపీ పాలన ఒక్కటేనన్నారు. 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీని గద్దె దింపకపోతే దేశాన్ని కాపాడడం ఎవరి తరం కాదని, ప్రజలు విజ్ఞతతో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మనోహర్ మాణిక్యం, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మలమ్మ, సిపిఐ సీనియర్ నాయకులు కే జగన్నాథం, సీపీఎం నాయకులు ప్రభాకర్ రెడసిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ నాయకులు వి.ఎస్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

సమరశీల పోరాటానికి సిద్ధం కండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్దం కావాలని ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి జె.లలితమ్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం పురష్కరించుకొని దేవీ ఫంక్షన్ హాలులో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ అధ్యక్షతన కార్మికదినోత్సవం నిర్వహించుకున్నారు. అంతకు ముందు సీ క్యాంప్ నుండి దేవీ ఫంక్షన్ హాలు వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లలితమ్మ, గిడ్డయ్యలు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలనలు రద్దుచేయడం దుర్మార్గమన్నారు. కార్మికుల 8గంటల పనిదినాలను రద్దుచేసి 12 గంటలకు పెంచాలనే కుట్రజరుగుతుందని తెలిపారు. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, రైల్వే, విమానాయానం, విశాఖ ఉక్కు లాంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం దారుణమన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యఉద్యమాలకు సిద్దం కావాలన్నారు.పార్లమెంట్ సాక్షిగా ప్రైవీకరణ చేస్తామని చెప్పడం దారుణమన్నారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని విమర్శించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ కార్మికులకు మేడు శుబాకాంక్షలు తెలియచేశారు. కార్మికులు కార్మికసంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దుచేసిందని విమర్శించారు. దేశంలో పేదరికం పెరిగి ఆకలిచావులు అధికమయ్యాయన్నారు.బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక వి ధానాల వలన ధనవంతులు మరింత ధనవంతులుగా , పేదవారు మరింత పేదవారుగా మారుతున్నారన్నారు. అనంతరం ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్మాణిక్యం, ఏఐవైఎఫ్ రాష్ట్రప్రదాన కార్యదర్శి ఎన్ లెనిన్బాబు తదితరులు ప్రసంగించారు. సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీనగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, నగర డిప్యూటి కార్యదర్శి రామాంజనేయులు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ కిట్టు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, భవననిర్మాణ కార్మికసంఘం నాయకులు డి రహిమాన్, నల్లన్న, వీధివిక్రయదారుల సంఘం జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి సీ మహేష్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మధు, చాంధీని, సువర్ణ, గిడ్డమ్మ, రేణుక, విజయమ్మ, సుగుణమ్మ, గుప్తా తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు కార్మికులను ఆకట్టుకున్నాయి.

కర్నూలు : ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడే ఉత్సవాలు కార్మికులు ఎంతో ఉత్సాహంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. కర్నూలు నగరంలో సుమారు 40 సెంటర్లలో ఏఐటీయూసీ జెండాలను ఎగుర వేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. రాజ్విహార్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి జే లలితమ్మ, ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మునెప్ప, గవర్నమెంట్ ప్రెస్ వద్ద ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎన్ మనోహర్మాణిక్య, సీపీఐ కార్యాలయం, సీ క్యాంప్ వద్ద సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, దిన్నెదేవరపాడు, తాండ్రపాడు వద్ద ఏఐటీయూసీ నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, సీక్యాంప్,చెక్పోస్టు వద్ద నగర అధ్యక్షులు బీ వెంకటేష్, అశోక్నగర్ తోపాటు 18 ఆటో స్టాండ్ల వద్ద ఆటోవర్కర్స్యూనియన్ నాయకులు ఈశ్వర్రెడ్డి, కిట్టు, రాములు, చిన్నటేకూరు వద్ద రైతుసంఘం నాయకులు పుల్లయ్య, షరీఫ్నగర్, మున్సిపల్ కార్యాలయం,ప్రభుత్వ వైద్యశాల వద్ద ఏఐటీయూసీ నాయకులు డీ శ్రీనివాసరావు, మహేష్లు ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు.

హొళగుంద : 137వ మే డే ను సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మండల సహాయ దర్శులు పెద్దహట మారెప్ప ,రంగన్నలు ఘనంగా జరిపారు. స్థానిక బస్టాండ్ లో సీపీఐ జెండాను మండల సీపీఐ సహకార దర్శులు మారెప్ప ,రంగన్నలు జెండాను ఆవిష్కరించారు. కమ్యూనిస్టు కాలనీలో సీపీఐ సహ కార్యదర్శులు మారెప్ప రంగన్నలు జెండాను ఆవిష్కరించారు . ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగా ,రైతు సంఘం నాయకుడు మౌలా సాబ్ ,సీపీఐ కార్యకర్తలు రాజా సాబీర్ ,తిమ్మారెడ్డి ,మల్లయ్య ,నాగరాజు ,యూసుఫ్ ,అశోక్ ,భీమా, నూర్ మస్తాన్ ,అమీర్ ,ఆచారి ,కృష్ణకమ్యూనిస్టు కాలనీ సీపీఐ సహ కార్యదర్శి సలాం సాబ్ ,మహిళా నాయకులు బసమ్మ ,హాజరయ్యారు.

కోసిగి : రాబోయే ఎన్నికల్లో మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు కోరారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బిజెపి ప్రజా వ్యతిరేక నియంతృత మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రచార బేరి ముగింపు కార్యక్రమాన్ని సోమవారం కోసిగిలో సీపీఐ,,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడే కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం ముందు మండల నాయకులు జెండా ఆవిష్కరించారు.ముందుగా వాల్మీకి సర్కిల్ నుండి ర్యాలీగా బయలుదేరి సీపీఐ కార్యాలయం ముందు సమావేశం నిర్వహించారు. సీపీఐ మండల నాయకులు గోపాల్ , ఏఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, రాజు అధ్యక్షతన సభ నిర్వహించారుఈ కార్యక్రమంలో వామపక్ష మండల నాయకులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : 137వ మేడే సందర్భంగా ఆయా కార్మికసంఘాల స్తూపాల వద్ద ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్మికులు స్వీట్లు పంపిణీ చేసుకొని ప్రపంచ కార్మికదినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. పాత బస్టాండ్ ఆటో వర్కర్ స్తూపం దగ్గర సీనియర్ నాయకుడైన ఎస్ హరిప్రసాద్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది మరియు వీధి విక్రయదారుల సంఘం మినీ ఆటో బోయినపల్లె నర్సాపురం మార్కెట్ మరియూ బస్టాండ్ అమలు స్తూపం దగ్గర ఏఐటీయూసీనాయకుడు శివరామ రెడ్డి జెండా ఆవిష్కరించారు. రత్నపల్లె స్తూపం దగ్గర రవి రెడ్డి, జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కొత్త బస్టాండ్ దగ్గర భవన నిర్మాణ స్తూపం దగ్గర భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు నాగమద్దయ్య, యేసయ్య , సమైక్యంగా జెండా ఆవిష్కరణ జరిగింది ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర స్థూపానికి ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు బి మాధవస్వామి కె రామాంజనేయులు జెండా ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమంలో కోకిల నాగరాజు ,చంద్రశేఖర్, అప్ప ,బలరాం ,అనిల్ ,కేశవులు ,కృష్ణ, మబ్బులు కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జరిగింది చేయడం జరిగింది.

నందవరం: కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వాలు విఫలం చెందాయని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ అన్నారు. సోమవారం నందవరం లో సీపీఐ అధ్వర్యం లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంపన్న గౌడ్, హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గిడ్డయ్య, సోమేశ్వర రెడ్డి, విజేంద్ర, శాంతన్న, నాగరాజు, విజయ కుమార్, మునిస్వామి, భీమన్న, రామలింగడు,రవి,తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి : కార్మిక కర్షక వండుగ మే డే వేడుకలు సోమవారం ఆస్పరిలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక సీపీఐ కార్యాలయం నుండి బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్లో ఏఐటీయూసీ పథకాన్ని సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సీనియర్ నాయకులు నాయకులు ఉరుకుందప్ప ల చేతుల మీదుగా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన జరి గిన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, హమాలీ సంఘం అధ్యక్ష, కార్యద ర్శులు హనుమంతు, జైపాల్, చంద్ర శేఖర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్, గోవిందు, రామంజిని, పాండు, బజారి, మల్లికార్జున, రావ ుయ్య , గోపాలు, రంగముని, నాగేంద్ర, పవన్,, తాయప్ప, హోటల్ వీరేష, ఆకుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు : కార్మికుల హక్కుల కోసం, ప్రైవేటీకరణ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు మేడే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నబి రసూల్ పిలుపునిచ్చారు. సోమవారం ఆలూరు పట్టణంలో 139వ మేడే వేడుకలను ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా చెక్ పోస్ట్ నుండి బస్టాండ్ వరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు మేడే స్ఫూర్తిని చాటుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఎఐటియుసి తాలూకా అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, శివ, హెూతూరప్ప, ఏఐటీయూసీ తాలూక మాజీ అధ్యక్షులు ఎస్ఎస్ భాష, శివ, గోవిందప్ప, నల్లన్న, పాండు, రామాంజనేయులు, పులి, గోపాల్, పాల్గొన్నారు.

పత్తికొండ: కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమాలను చేపడతామని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్ లు పిలుపునిచ్చారు. సోమవారం పత్తికొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 137 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పట్టణ పురవీధుల గుండా మేడే వర్ధిల్లాలి- ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటూ నినాదాలు చేస్తూ కార్మిక ప్రదర్శన చేపట్టారు. అనంతరం నాలుగు స్తంభాల మండపం దగ్గర ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా జూనియర్ సివిల్ జడ్జి దివ్య హాజరై కార్మికుల ను ఉద్దేశించి, చట్టాలపై అవగాహన కల్పించారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, తుగ్గలి, మద్దికేర సిపిఐ మండల కార్యదర్శులు సుల్తాన్, నాగరాజు, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, కారన్న, తిమ్మయ్య, గురుదాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఈరన్న, అల్తాఫ్, నజీర్, హనుమేష్, పెద్దయ్య, మాదన్న, రాజప్ప, సుంకమ్మ, నాగరాజు, లక్ష్మన్న, ఉచ్చన్న, హమాలి, ఆటో యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వివిధ రంగాల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సి.బెళగల్ : ప్రపంచ కార్మికుల ఐక్యత ఫలితమే మేడే దినోత్సవం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బెలగల్ లో ఏఐటీయూసీ హమాలీ కార్మికులు ఏర్పాటుచేసిన మేడే దినోత్సవంను పురస్కరించుకొని ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బి రాజు అధ్యక్షతన నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ హాజరై జెండాను ఆవిష్కరించారు. హమాలీ సంఘం నాయకులు మల్లికార్జున శేషు, పక్కిరన్న, దుబ్బన్న, రాముడు పాల్గొన్నారు.

ఆదోనిటౌన్: ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 137వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక తిమ్మారెడ్డి బస్టాండ్ స్టాండ్ వద్ద ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి శారద ఏఐటీయూసీ పతాకాన్ని ఎగరవేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షులు టి.వీరేష్ , ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు గౌసియా బి, శాంతి, సరోజ, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి వై.టి భీమేష్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గిరి మల్లప్ప సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎ.విజయ్, ఏఐవైఎఫ్ పట్టణ, మండల అధ్యక్షులు ఎం రమేష్, అంజిత్ గౌడ్ నాయకులు మారెప్ప, హుస్సేనప్ప, చంద్ర, పాల్గొన్నారు.

ఆదోనిటౌన్: ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు మార్చి పాలక ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు అన్నారు. సోమవారం 137 వ మే డే ను పురస్కరించుకొని పట్టణంలోని మరాటిగేరి, కర్రెప్ప హాస్టల్, తిక్క స్వామి దర్గా, ఎంఎం కాలనీ, మార్కెట్ యార్డ్, సిపిఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ పథకాన్ని ఎగరవేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్ ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఓ.బి. నాగరాజు, ప్రకాష్, జిల్లా సమితి సభ్యులు కల్లుబావిరాజు, హుసేని, షేక్ షా వలి, నాయకులు ఈరప్ప, మురళి, రవి ,సాయి కుమార్ పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులైన ఎస్. శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాలను చేబర్ ఆఫ్ కామర్స్, మున్సిఫ్ కోర్ట్ దగ్గర, కర్నూలు లో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. కార్మిక శాఖ, సంభందిత శాఖలు, ఆటో, హమాలీ, బిల్డింగ్ కార్మికులు, పాల్గొన్నారు.

కోడుమూరు : కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకై కార్మికులంతా ఏకమై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం,బి కృష్ణ లు అన్నారు.మే డే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోడుమూరు పట్టణంలో వాడవాడల ఎర్రజెండాలు రెపరెపలాడాయి.సోమవారం ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో స్థానిక హమాలీ కార్మిక సంఘం కార్యాలయం వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ,కే జగన్నాథం జెండాను ఆవిష్కరించారు.అక్కడి నుండి కార్యకర్తలు ఊరేగింపుగా ర్యాలీ నిర్వహిస్తూ సిపిఐ పాత కార్యాలయం వద్దకు చేరుకొని, అక్కడ ఉన్న జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణలు ఆవిష్కరించారు.గూడూరు ఆటో స్టాండ్ జెండాను గూడూరు ఆటో కార్మికుల సమక్షంలో సిపిఐ సీనియర్ నాయకులు మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి, దూల భాస్కర్ ఆవిష్కరించగా, పాలకుర్తి ఆటో స్టాండ్ దగ్గర జెండాను ఏఐటియుసి తాలుక అధ్యక్షులు బి వాసు,లద్దగిరి ఆటో స్టాండ్ దగ్గర ఉన్న జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మధు ఆవిష్కరించగా, హమాలీ వర్కర్స్ యూనియన్ స్టాండ్ దగ్గర జెండాను హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి బజారి ఆవిష్కరించారు.వర్కూరు ఆటో స్టాండ్ దగ్గర ఉన్న జెండాను ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బి రాజు ఆవిష్కరించారు. కల్లపరి,పులకుర్తి స్టాండ్ దగ్గర ఉన్న జెండాను జీప్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దూరు చిన్న రాముడు,వేంగోడు స్టాండ్ కార్యాలయం దగ్గర ఉన్న జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ రాముడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు నాయకులకు స్వీట్లు,పండ్లు తినిపించారు.అనంతరం ఏఐ టియుసి కార్యాలయం దగ్గర మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆనందోత్సవంతో బాణసంచా పేల్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మునిస్వామి,దూళ్ల భాస్కర్,షేర్ ఖాన్,తిమ్మప్ప,హమాలి వర్కర్ నాయకులు సుంకన్న,కృష్ణ, వెంకటేశ్వర్లు,సాయి,ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు ఖాజా, సుంకన్న,మధు,భాష,ఓబులేసు, స్వచ్ఛభారత్ కార్మికులు ధవలేశ్వరమ్మ ,సులోచనమ్మ ,సువర్ణమ్మ ,మంజుల,బస్టాండ్ హమాలి వర్కర్ నాయకులు ,ఏఐటీయూసీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దకడబూరు :మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, రామాంజనేయులు, గోపాల్, నర్సింహులు, సర్దార్ పటేల్, వీరాంజినేయులు, వీరేష్, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : భారతదేశంలో తొలి మేడే 1923 లో మద్రాస్ మెరీనా బీచ్ లో జరిగిందని, నూరేళ్ల మే డే స్ఫూర్తితో భారతదేశంలో కార్మిక పోరాటాలకు పదును పెట్టనున్నామని సీపీఐ జిల్లా కార్యవరగసభ్యులు కె.మద్దిలేటిశెట్టి, ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు ఎమ్.నరసరావు లు పేర్కొన్నారు. మేడే సందర్భంగా దేవనకొండ మండలంలో హమాలి,ఆటో, విద్యుత్,భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే ప్రదర్శనలు, జండా ఆవిష్కరణ కార్యక్రమాలలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సోమవారం కుంకనూరు క్రాస్ రోడ్ టర్నింగ్ వద్ద జరిగిన మేడే వేడుకల సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ పతాకాలను సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కె. మద్దిలేటి శెట్టి, హమాలి యూనియన్ సీనియర్ నాయకులు దస్తగిరి ఆవిష్కరించి ప్రసంగించారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పట్టణ కార్యదర్శి,సహాయ కార్యదర్శి నెట్టేకల్,రాజశేఖర్ ఏఐటియుసి మండల నాయకులు మధు, భాస్కర్ కోదండ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, వెంకటేష్, రమేష్, జనార్దన్ ఆటో వర్కర్ యూనియన్ నాయకులు రాజన్న, బడేసాహెబ్, బాబన్న, మురళి, రామ్ లక్ష్మణ్, లక్ష్మణ సుల్తాన్, సుభాన్, రాఘవేంద్ర, సిపిఐ మండల నాయకులు రామంజి, కృష్ణ, సుల్తాన్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : కార్మికుల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్పలు,పేర్కొన్నారు. సోమవారం భారత కమ్యూనిస్ట్ సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు సత్యం హాజరయ్యారు. మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక బాలిక పాఠశాలనుండి పట్టణ పురవీధుల గుండా కార్మి కులతో ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, పంపనగౌడ్ ,బాస్కర్ యాదవ్ ,తిమ్మగురుడు, తదితరులు పాల్గొన్నారు.















అవాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

AVANSE FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: ఫుల్క్రమ్ బిజినెస్ సెంటర్, 001&002, హయత్ రీజెన్సీ హోటల్ పక్కన ఒక భాగం, సహార్ రోడ్ అంధేరి (తూర్పు),ముంబై-400099 మహారాష్ట్ర

సర్ఫేసీ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

క్ర. సం.	రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల పేరు	స్టేటస్	మంజూరైన రుణం మొత్తం (రూ.లలో)	డిమాండ్ నోటీసు తేదీ	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	10/04/2023 నాటికి మొత్తం బకాయి (రూ.లలో)
1	ఎం/ఎస్ కాకతీయ ఎడ్యుకేషనల్ అకాడమీ	రుణగ్రహీత	రూ. 1,50,00,000/-	10.04.2023	ఆస్తి 1: ఐటెమ్ నం.1: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు సబ్ జిల్లా, కర్నూలు మండలం, కర్నూలు మున్సిపాలిటీ పరిధిలు వార్డ్ నం.40, సర్వే నం.100లో ఎసి 0-26 సెంట్లు, సర్వే నం.99/1, కర్నూలు (ఎం), ఎసి.0-77 సెంట్ల కొలత భూమి నుండి ప్రశాంత్ టవర్స్ (బిల్డింగ్ నం.40/319-6)) యొక్క 3194.40చదరపు గజాలనుండి 38.02 చదరపు గజాలకు సమానమైన 1/84 భాగం భూమి యొక్క అవిభాజ్య వాటాతో 925 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.104 మొత్తంగా. హద్దులు: ఉత్తరం: అపార్ట్మెంట్కు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: 5 అడుల వెడల్పు కారిడార్, తూర్పు: అపార్ట్మెంట్కు చెందిన 5 అడుల వెడల్పు ఖాళీ స్థలం, పడమర: ఫ్లాట్ నం.103. ఐటెమ్ నం.02 : కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు సబ్ జిల్లా, కర్నూలు మండలం, కర్నూలు మున్సిపాలిటీ పరిధిలు వార్డ్ నం.40, సర్వే నం.100లో ఎసి 0-26 సెంట్లు, సర్వే నం.99/1, కర్నూలు (ఎం), ఎసి.0-77 సెంట్ల కొలత భూమి నుండి ప్రశాంత్ టవర్స్ (బిల్డింగ్ నం.40/319-6)) యొక్క 3194.40చదరపు గజాలనుండి 38.02 చదరపు గజాలకు సమానమైన 1/84 భాగం భూమి యొక్క అవిభాజ్య వాటాతో 925 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశం, కారు పార్కింగ్తో 2వ అంతస్తులోని ఫ్లాట్ నం.204 మొత్తంగా. హద్దులు: ఉత్తరం: అపార్ట్మెంట్కు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: 5 అడుల వెడల్పు కారిడార్, తూర్పు: అపార్ట్మెంట్కు చెందిన 5 అడుల వెడల్పు ఖాళీ స్థలం, పడమర: ఫ్లాట్ నం.203.	రూ. 2,02,50,294/- (రెండు కోట్ల రెండు లక్షల యాభై వేల రెండువందల తొంభైనాలుగు రూపాయలు మాత్రమే)
2	వై ఆదినారాయణ రెడ్డి	సహ రుణగ్రహీత				
3	క్రాంతి వెంకట సుభద్రమ్మ	సహ రుణగ్రహీత				
4	యాతం సువర్ణ	సహ రుణగ్రహీత				
5	బైరెడ్డి గోపాల్ రెడ్డి	సహ రుణగ్రహీత				
6	కేడీ రమణయ్య	సహ రుణగ్రహీత				
7	సుమతి	సహ రుణగ్రహీత				

ప్రదేశం: కర్నూలు
తేదీ: 02.05.2023

సం/- అధీకృత అధికారి
అవాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్